సంక్రాంతి శుభాకాంక్షలు

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, జనవరి 14 : ప్రజలు ప్రశాంత వాతావరణంలో మకర సంక్రాంతి పండుగను జరుపుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.

'యాదాద్రి'ని దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్కాజిగిరి, జనవరి 14: సంక్రాంతి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆయన వెంట గోపాల్ రెడ్డి, ఎన్ఎస్ హెచ్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కీసర, జనవరి 14: కీసర మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం మున్నూరుకాపు రాష్ట్ర నేత శ్రీనివాస్ ఆవిష్కరించారు.

వైభవంగా శ్రీగోదాదేవి కల్యాణం

పట్లు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 14: పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో శ్రీగోదాదేవి కల్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో మామిడి ఆకులు, పూల తోరణాలతో అలంకరించిన పందిట్లో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి.. వేలాదిగా పాల్గొన్న భక్తుల సమక్షంలో ఆలయ పూజారులు కల్యాణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతర శ్రీవెంకటేశ్వర స్వామి, రంగనాథ స్వామిల ఆలయాల్లో ఎమ్మెల్యే , తదితరులు పూజలు చేశారు. ఈ పూజల్లో కమిషనర్ వేమన రెడ్డి, ఈఓ భాగ్యలక్ష్మి, పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు ఎన్.ధనలక్ష్మి కాశయ్య, సాయిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.రాజేశ్ గౌడ్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ శ్రీరంగనాథ స్వామి ఆలయంలో జరిగిన గోదాదేవి కల్యాణంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, భక్తులు

ఘన్‌పూర్‌లో..

మేడ్చల్ రూరల్, జనవరి 14: మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శివారులో గల క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్య నాయక్, ఎంపీటీసీ సభ్యురాలు అంకిత రవినాయక్‌లు, దేవాలయ ధర్మకర్త , ప్రజలు పాల్గొన్నారు.

చీర్యాల్‌లో..

కీసర, జనవరి 14: చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గోదాదేవి కల్యాణంను వైభవంగా నిర్వహించారు. కీసర మండలం చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణ మందిరంలో గోదాదేవి కల్యాణంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో..

శామీర్‌పేట, జనవరి 14 : తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవం మధుసూదన్ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా జనవరి మాసంలో మకర సంక్రాంతి సందర్భంగా కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నిర్వహించిన గోదాదేవి కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సీతారామాచార్యులు, రామాలయం ధర్మకర్త రాణిశ్రీ నివాస్, మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు, పట్నం నర్సింహారెడ్డి, ఎల్లంకి భారతమ్మ, స్థానికులు పట్నం యాదగిరి, రెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు ఎదులాబాద్‌లో..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 14: ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత శ్రీమన్నారు రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం శ్రీగోదాదేవి కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు తెలిపారు. రంగనాయక స్వామి, శ్రీగోదాదేవి అమ్మవార్ల కల్యాణ వేడుకలకు ఆలయాన్ని పచ్చని పందిరి వేసి పూల మాలలు, రంగురంగుల విద్యుత్ దీపాలు అమర్చి దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణంను వీక్షించాలని కోరారు. అనంతరం ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

దేవరయాంజాల్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న అర్చకులు, ధర్మకర్తలు, భక్తులు



అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతల పంపిణీలో కార్పొరేటర్ శ్రీదేవి, తదితరులు

శ్రీరామ స్పర్శ అక్షింతల పంపిణీ..

చర్లపల్లి, జనవరి 14 : అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. ఈ మేరకు ఆదివారం డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, రెడ్డి కాలనీలో కుషాయిగూడ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన అయోధ్య శ్రీరామ స్పర్శ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ ప్రతినిధులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని, ప్రతి ఇంటికి అక్షింతల పంపిణీని చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు చల్లా ప్రభాకర్ , శ్రీధర్, సంపత్, చలపతి, సుమంత్, రాకేశ్, విజయ్, సాకేత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

శక్తినగర్‌లో రామతీర్థ అక్షింతల శోభయాత్ర

నేరేడ్‌మెట్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర ఆఫీసర్స్ కాలనీలో ఆదివారం రామతీర్థ అక్షింతల కలశ శోభయాత్రను శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నేరేడ్‌మెట్, బాలాజీ కాలనీ, తదితర కాలనీల్లో రామతీర్థ అక్షింతల కలశాల శోభయాత్రను చేపట్టారు. ఈ సందర్భం గా వివిధ కాలనీల్లో జరిగిన శోభయాత్రకు మహిళలు, భక్తులు స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ గుప్తా పాల్గొన్నారు. – నేరేడ్‌మెట్, జనవరి 14

జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

చర్లపల్లి, జనవరి 14 : ప్రతి ఒక్కరూ డా.బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్, మేడ్చల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌లు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్‌నగర్ కాలనీలో 85వ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కీసర, జనవరి 14: కీసర ప్రధాన చౌరస్తాలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు తిమ్మాయిపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ జ్ఞానమాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నేతలు జంగయ్య, కుమార్, వేణుగోపాల్, శ్యామ్‌కుమార్, శంకరయ్య, సంతోష్, సుధాకర్, ఆంజనేయులు, నవీన్, శ్రీనివాస్, మల్లేశ్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

కీసరలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాలనువేసి నివాళులర్పిస్తున్న సంఘం నేతలు

నాచారం అంబేద్కర్ నగర్‌లో భోగి మంటలు వేసిన స్థానికులు

భోగి వేడుకలు..

ఘట్‌కేసర్,జనవరి14: సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఆదివారం భోగి వేడుకలు పోచారం ,ఘట్‌కేసర్ మున్సిపాలిటీలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ముగ్గులో గొబ్బెమ్మలను పెట్టి నవధాన్యాలతో పూజలు జరిపారు. యువకులు పతంగులను ఎగురవేశారు. పోచారం చైర్మన్ కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ ప్రజలకు భోగి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నాచారంలో..

రామంతాపూర్, జనవరి 14 : భోగి పండుగను పురస్కరించుకొని ఆదివారం నాచారంలోని అంబేద్కర్‌నగర్‌లో భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో పోగుల రమణారెడ్డి, భీమ్రారావు శ్రీకాంత్, ఉమేశ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేసింగ్

మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు, స్లో బైక్ రేసింగ్ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన కీర్తన, రోజ, కస్తూరి, శిరీష, భాగ్యలక్ష్మీలకు పట్టు చీరలను బహుమతిగా అందజేశారు. అదే విదంగా స్లో బైక్ రేసింగ్‌లో ప్రథమ బహుమతి రమేశ్‌కు రూ. 2 వేలు, ద్వితీయంగా నిలిచిన మనోజ్‌కు రూ. 1500, తృతీయ బహుమతి రాజుకు రూ. 1 వెయ్యితో పాటు ముగ్గురికి హెల్మెట్లను అందజేశారు. – మేడ్చల్ రూరల్, జనవరి 14

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న.

రామంతాపూర్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రామంతాపూర్‌లోని శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీల్లో ఎంతో ఆనందంగా మహిళలు పాల్గొని మంచి ప్రతిభ కనబర్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంతోష్, ఆది, సతీష్, మధు, బుచ్చిబాబు, రాజేశ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను ప్రోత్సహించడానికే ముగ్గుల పోటీలు

మహిళలను ప్రోత్సహించడానికే ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేస్తున్నామని కీసర మండల బీజేపీ నాయకులు నల్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. కీసర మండల కేంద్రంలోని పలు బస్తీల్లో ఆయన మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన శివాజీనగర్, నందినీనగర్, యాదవ బస్తీ, ముదిరాజ్ బస్తీ, చాకలి బస్తీల్లోని 105 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పలు కాలనీలకు, బస్తీల మహిళలు పాల్గొన్నారు. – కీసర, జనవరి 14

మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేశ్, ఉప సర్పంచ్ నర్సింగ్‌రావు, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. – మేడ్చల్ రూరల్, జనవరి 14

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం, చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి

చర్లపల్లి, జనవరి 14 : తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయడంతో పాటు ఉద్యమకారులను స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించాలని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని లయన్స్ క్లబ్ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్ అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తించి నిరుపేద ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్, రైలు పాస్‌లు, ఆరోగ్య కార్డులను అందించాలన్నారు. అదేవిధంగా జర్నలిస్ట్ ఉద్యమకారులకు కాలనీలను ఏర్పాటు చేసి ఇండ్లు అందించాలని, విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల్లో కోటా కేటాయించాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, డీఎస్ఎస్ జాతీయ నాయకుడు నల్ల రాధకృష్ణ, ఉద్యమకారులు గగన్‌కుమార్, సీతారామిరెడ్డి, సురేందర్‌రెడ్డి , తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కె.సురేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, రాములు, విద్యాసాగర్, అనంతలక్ష్మి, అంజనేయులు, సుదర్శన్‌తో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

చర్లపల్లి, జనవరి 14 : పేదలను ఆదుకునేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డిలు పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలో బత్తుల ఎల్లమ్మ మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు గుర్తింపు తీసుకురావాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 14 : క్రీడాకారులు నిరంతరం శ్రమించి గుర్తింపు తీసుకురావాలని అంకుషాపూర్ మాజీ సర్పంచ్ బద్దం అర్చన నర్సింహారెడ్డి తెలిపారు. మండల పరిధి అంకుషాపూర్‌లోని కేఆర్ క్రికెట్ మైదానంలో ఏసీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు.